

7లో.

## ఘనంగా ఎమ్మార్పీఎస్

31 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -109 మంగళవారం 8 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -7 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో

# తూకం వేయలేం

• ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**హైదరాబాద్ జులై7(జర్నలిస్ట్ వార్త):** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద

మిగతావి 2లో

## ట్రంప్ హెచ్చరిక..

- బ్రిక్స్ దేశాలపై 10శాతం

## అదనపు సుంకం



**హైదరాబాద్ జులై7(జర్నలిస్ట్ వార్త):** భారత్, చైనా, రష్యా, బ్రెజిల్ ఇతర దేశాలతో కూడిన బ్రిక్స్ వేదికపై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటున్నాం, ఇక బ్రిక్స్ అనుకూల దేశాలన్నింటిపైనా 10 శాతం అదనపు సుంకాలు విధిస్తామని

మిగతావి 2లో





# ప్రతి ఒక్కరూ

# రెండు మొక్కలు నాటాలి

●వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం ●వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జులై7(జర్నలిస్ట్ వార్త):** ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుం టుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి..

మిగతావి 2లో



## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్ జులై7(జర్నలిస్ట్ వార్త):** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియ మించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో

మిగతావి 2లో

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

●కేంద్రమంత్రి మన్సూఖ్‌తో భేటీ

●క్రీడా యూనివర్సిటీ తదితర అంశాలపై చర్చ



**హైదరాబాదజులై7(జర్నలిస్ట్ వార్త):** ఢిల్లీ పర్య టనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించి నట్లు- సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మం త్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నా మనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియ ంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్న ట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్య మంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే

మిగతావి 2లో

## కెసిఆర్... తెలంగాణ జాగీరా..?

☛ఎందుకీ అహంకారం అంటే బండి ప్రశ్న

☛మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక



**హైదరాబాద్ జులై7(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటు ంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమ వారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని.. అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు.

మిగతావి 2లో

## అబద్దాలతో సిఎం కాలక్షేపం

☛ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం

☛ఇటువంటి సిఎంను గతంలో ఎప్పుడూ చూడలే

☛బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్





**హైదరాబాద్ జులై7(జర్నలిస్ట్ వార్త):** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.గతంలో

మిగతావి 2లో

## పేదల సంక్షేమం లక్ష్యంగా

# పథకాలు

- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్

- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత

- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి



**నిజామాబాద్,జూలై7:** తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

మిగతావి 2లో

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

(మొదటి పేజీ తరువాయి)

మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. **పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన బ్రిక్స్..** బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

# ట్రంప్ హెచ్చరిక..

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ హెచ్చరించారు. అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించే ఏ దేశంతో కలిసి తిరిగే ఏ దేశం అయినా అమెరికా వ్యతిరేక దేశంగానే భావించి తాము తగు కఠిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. తమ ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ట్రంప్ స్పందించారు.బ్రిక్స్ సంయుక్త తీర్మానం వెలువడిన తక్షణమే ట్రంప్ తీవ్రస్థాయి స్పందన వెలుగులోకి వచ్చింది. బ్రిక్స్‌లో భారతదేశం కూడా ఉండటం, బ్రెజిల్‌లో జరిగిన సదస్సులో ప్రధాని మోడీ ఆలోచనలకు అనుగుణంగానే సంయుక్త తీర్మానం వెలువడటం, అమెరికా సుంకాల జోరును ఇందులో తప్పుపట్టడం జరిగింది. ఈ దశలో అదనపు పది శాతం టారిఫ్‌ల జాబితాలో భారతదేశం కూడా ఉంటుందా? త్వరలో కుదిరే భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం భవిత ఏమిటనేది ఇప్పుడు కీలకం అయింది.

## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ–పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ–పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి – ఖమ్మం, సంపత్ కుమార్ – నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ – వరంగల్,పొన్నం ప్రభాకర్ – మెదక్, జగ్గారెడ్డి – హైదరాబాద్, కుసుమ కుమార్ – మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ – ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ – కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ – నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

- గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు
- మంత్రి వాకిటి శ్రీహరి అసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్ జులై7(జర్నలిస్ట్ వార్త):**
తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు– చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు–కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు–చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు– ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు–ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# కెసిఆర్... తెలంగాణ జాగీరా..?

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ–ఆర్ ఓర్వలేక పోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ– న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# అబద్దాలతో సిఎం కాలక్షేపం

(మొదటి పేజీ తరువాయి)

చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు–గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు–న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ–ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ–ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు–తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ–ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు– ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు–ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు–కుంటు–న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు– ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు– గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు– మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ?కేసులు పెట్టు–డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు– కొట్టు–డు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు–కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు– స్వభావం ఉంటు–ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు.పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీ–ఆర్ తెలిపారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)



2002– 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్ర మంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు–తెలుస్తోంది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికా రులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు– తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు– సమాచారం.

# ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

- అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర



**హైదరాబాద్ జులై7(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు– వరంగల్ సూపర్ స్పెషాలిటీ– హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు–కొని కొత్త –టె–క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు– అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు–గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ–జీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా –టె–స్టింగ్ వ్యవస్థను బలో పేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు– బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల –టె–స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటులో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ– స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందు బాటు–లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు– కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు– చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జర్నలిస్ట్ వార్త
మంగళవారం 8 జులై 2025

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో..



## కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం



**బయ్యారం/జులై7(జర్నలిస్ట్ వార్త):** ఈ నెల 4వ, తారీఖున మాజీ శాసనసభ్యులు హరిప్రియ నాయక్ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు బయ్యారం చెరువుకు సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బయ్యారం మండల తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దీనిపై సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి రైతులతో కలిసి బయ్యారం బస్టాండ్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించి, బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని నమ్మకంతో 2014 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీలో చేరామని చేరిన తర్వాత నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు సీతారామ ప్రాజెక్టు నుండి రోల్లపాడు ద్వారా నీటిని బయ్యారం చెరువు రిజర్వాయర్ గా చేసి ఈ ప్రాంత అభివృద్ధి రుచి చేస్తామంటే మోసపోయి పార్టీలో కొనసాగామని అన్నారు హరిప్రియ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సీతారామ ప్రాజెక్టు నుండి డి పి ఆర్ ఓ తెచ్చామని అబద్ధం చెబుతూ ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని 3200 కోట్లు , నిధులు,డిపిఆర్ఓ చేసి నీళ్లు తెస్తామంటే మీమేమైనా, రైతులు అడ్డగించామా ,ఆరోజు అని ప్రశ్నించారు. కొంతమంది ఈ ప్రాంతంలోని కొన్ని పార్టీలు స్థానిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రజలను మోసగించేందుకు బయ్యారం చెరువును వాడుకుంటున్నారని విమర్శించారు ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే, బయ్యారం చెరువుకి నీటిని తరలించి ,ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో దేవాదుల ప్రాజెక్టు నీళ్లను బయ్యారం తీసుకువచ్చేందుకు అనేకమార్లు తులాభారం , పాకాల, కొత్తగూడ, గంగారం మండల పరిసర ప్రాంతాలలో పర్యటించామని అక్కడికి నీటిని తరలించిన పందిపంపుల వాగులోనికి ఆ నీటిని విదిలిస్తే గ్రావిటీ ద్వారా బయ్యారం చెరువు శశశ్యామలమవుతుందని, రెండు పంటలు రైతులకు చేరువ అవుతుందని తాపత్రయం పడుతున్నామని దీనిని విమర్శించి రాజకీయ లబ్ధి పొందేందుకు బీఆర్ఎస్ పార్టీ




అబద్ధ ప్రచారం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ,వెంకటపతి చాపల శ్రీను, నాగేశ్వరరావు ,పగడాల శీను చెరుకుపల్లి నరసయ్య నాగమణి దంపతులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# తల్లాడలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలు..



**తల్లాడ/జూలై7(జర్నలిస్ట్ వార్త):** పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను సోమవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ జర్నలిస్టు షేక్. మేహారాజ్ (రోబో)తో పాటు పలువురు జర్నలిస్టులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మేహారాజ్ మాట్లాడుతూ ఖమ్మంజిల్లా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఓ ముస్లిం పేద పాపకు గుండె జబ్బు చేస్తే ఆ విషయాన్ని మందకృష్ణ మాదిగ ఆనాడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఆయన కృషితోనే ఆనాడు ఆ పాపకు మెరుగైన వైద్యం అందించారని, దాని ద్వారా ఉద్యమం చేస్తేనే ఆరోగ్యశ్రీ పథకం పెట్టడానికి రూపుదిద్దుకొందని తెలిపారు. కృష్ణ మాదిగ తమ తన సామాజిక వర్గంతో పాటు సమాజంలో జరిగే అన్ని విషయాలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వికలాంగుల ఉద్యమం, పెన్షన్ల పెంపు, రేషన్ బియ్యం పెంపుకు నిరంతరం పోరాటాలు చేశారన్నారు. వాటన్నిటిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ జర్నలిస్టులు గొడ్ల బాబురావు, గొడ్ల శ్రీనివాస్, నారపోగు ప్రసాద్, మేడి ఇశ్రాయేలు, గొడ్ల నరసింహారావు, గొల్లమందల ప్రేమ్, అద్దంకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డిప్యూటీ డీఎంహెచ్ఓ,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్





**చెన్నారావుపేట/జూలై7(జర్నలిస్ట్ వార్త):** వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ, జిల్లా ఇమ్యునైజెషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు, సిబ్బందితో మాట్లాడుతూ వర్ష కాలంలో గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు గ్రామాలలో పరిశుధ్య పనులు నిర్వహించే విధంగా చూడాలన్నారు. ఇంటి చుట్టూ పక్కల నీరు నిల్వ లేకుండా డ్రై డే పాటించి దోమల నివారణకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేషించిన జాతీయ పథకాలను సకాలంలో పూర్తి చేయాలని అదేశించారు. చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సకాలంలో టీకాలు వేయాలని అన్నారు. టైపు 1 డైయాబెటీస్ వ్యాధి పట్ల వ్యాధిగ్రస్థులకు అవగాహన కల్పించి, జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారి డాక్టర్ సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, సూపర్ వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి

## -గాజుల శశి కిరణ్ పి డి ఎస్ సి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి

**తల్లాడ/జులై7(జర్నలిస్ట్ వార్త):** పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయ్యాలని ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి గాజుల శశి కిరణ్ పి డి ఎస్ సి అన్నారు.సోమవారంవిద్య యొక్క పాత్ర సమాజ మార్పుకు చాలా ముఖ్యమైనది. ఇది వ్యక్తులను జ్ఞానాన్ని, నైపుణ్యాలనూ,విలువలతో సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి అందించాల్సిన విద్యను పాలకుల నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి గాజుల శశి కిరణ్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పిడిఎస్ యూ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని నేడు అనగా జులై 8న ఖమ్మం కేంద్రం గా జరిగే పి డి ఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలనీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి గాజుల శశి కిరణ్ మాట్లాడుతూ.

రాష్ట్రం ఏర్పడ్డాక, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థలో బలమైన మార్పులు వస్తాయని తెలంగాణ సమాజం ఆశించింది. కానీ ఆ స్థాయిలోనే గత పాలకుల మాటలు కోటలు దాటాయి తప్పా ?కానీ ఆచరణ గడప దాటలేదనీ వారి నిర్లక్ష్యం మూలంగా, పాలన మారితే, విద్యా వ్యవస్థ మారడానికి ఒక మేరకు అవకాశం ఉంటుందని తెలంగాణ సమాజం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెస్తే నేడు విద్యావ్యవస్థ కోలుకోలేని విధంగా తయారయింది అన్నారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం జిల్లా కేంద్రంగాఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు,జర్నలిస్ట్ పిల్లలకు 50 శాంతం ఫీజు లు రాయితీ ఇవ్వకుండా విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద



వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ 8000వేల కోట్లు బెస్ట్ అవైలబుల్ 200వందల కోట్లు విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువులు, జీవితాలు ప్రశ్నార్ధకంగా మారుతున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీలతో పాటు ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గత ఐదేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ రాకపోవడంతో డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే ఆర్థిక స్థోమత లేక పీజీ ఇతర వృత్తివిద్య కోర్సుల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత విద్యలో అడ్మిషన్ పొందలేక విద్యార్థుల విలువైన జీవితాలను నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నటువంటి యూనివర్సిటీ సమస్యను కనీసం అసెంబ్లీలో గాని క్యాబినెట్ సమావేశంలో కానీ మాట్లాడకపోవడం జిల్లా ప్రజానీకాన్ని నిర్లక్ష్యం వహించడమేనన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఇంకా జిల్లాలో, జె ఎన్ టి యు సబ్ క్యాంపస్, మెడికల్ కాలేజీ నిర్మాణంలో నిర్వీర్యం అవుతున్న పరిస్థితి ఉన్న జిల్లా మంత్రులు స్పందించి క పోవడం పై అసెంబ్లీ సాక్షి గా గలామెత్తి ముగ్గురు మినిస్టర్స్ ప్రశ్నించలన్నారు. శాస్త్రీయ విద్యనే ధ్యేయంగా, అందరికీ సమానమైన ఉచిత విద్య, వైద్యం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై, ఉ ద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి ఎస్ యూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో నూతన ఒరవడితో ముందుకు సాగడానికి జులై 8నా ఖమ్మం జిల్లా కేంద్రంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా జనరల్ కౌన్సిల్ నిర్వహించబోతున్న కావున విద్యావంతులు ,సామాజిక వాదులు ,విద్యార్థులు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ మండల నాయకులు అన్వేష్,నాగేష్,ప్రకాష్,తిరుపతి రావు,నరేంద్రర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లిలో నూతన బస్ సర్వీస్ ప్రారంభం





**వేలేరు/జులై7(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దసాని వరుణ్ ఆధ్వర్యంలో కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి నూతన బస్ సర్వీసును ప్రారంభించారు ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ ఎర్రబెల్లి గ్రామస్తుల కోరిక మేరకు హుజరాబాద్ డిపో నుండి నూతన బస్సు సౌకర్యాన్ని కల్పించారు ఈ బస్సు ప్రతిరోజు ఉదయం సాయంకాల సమయాలలో వస్తూ ఉంటుందని గ్రామస్తులు సకాలంలో ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు,అలాగే బస్ సౌకర్యం కల్పించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రావణ్, కిషోర్, దిలీపు, రాజు, వెంకటస్వామి, ఫరీదు, మురళి, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంఆర్పిఎస్ జెండా పండుగ

## మహాజన సోషలిస్టు పార్టీ ని అధికారంలోకి తీసుకురావాలి

### - ఎంఆర్పిఎస్. జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ

**కన్నాయిగూడెం/జులై7(జర్నలిస్ట్ వార్త):**

మహాజన సోషలిస్టు పార్టీ ని అధికారంలోకి తీసుకురావాలని ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ అన్నారు. కన్నాయిగూడెం మండల కేంద్రంలో సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి. 31.వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తిప్పనపెల్లి వెంకటేష్ మాదిగ. ఎంఎస్పి కన్నాయిగూడెం మండల అధ్యక్షులు చిట్యాల నరేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కన్నాయిగూడెం మండల ఇన్చార్జి. ఎంఆర్పిఎస్ జాతీయ నేత నెమలి నర్సయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ ఈ దేశంలో అట్టడుగు పేద వర్గాలకు వారి బ్రతుకుల్లో వెలుగులు నింపాలని లక్ష్యంతో గత 31. సంవత్సరాలుగా పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగన్న నేతృత్వంలో ఉద్యమాలు చేసి సాధించిన వృద్ధులు. వితంతువులకు మరియు వికలాంగులకు పెన్షన్ పెంపు పథకాలే పేదల వైపు నిలబడ్డ నిజమైన పోరాటమని పేద మహిళల పై హత్యలు అత్యాచారాలు జరుగుతుంటే వాటిని నిర్మూలించాలనే పోరాటం చేసి ఫాస్ట్ ట్రాక్ చట్టాలనూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగన్న నాయకత్వంలో సాధించామన్నారు. అదే విధంగా ఎస్సీ. ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్



సాధించిన చరిత్ర మాదిగ దండోరా దేనని వికలాంగులకు, వృద్ధులకు పెన్షన్ హెచ్చింపు కై పోరాట చరిత్ర పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్న ఉద్యమాన్ని మరువద్దని రాజకీయ పార్టీలకు ప్రజాస్వామ్య మేధావులకు విజ్ఞప్తి చేశారు. ఈ మండలంలోని ఆదివాసి ప్రజలు, దళితులు, బహుజన వాదులందరు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆలోచనలో మహాజన సోషలిస్టు రాజ్యాధికారాన్ని కి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగన్న. 60.వ జన్మదిన మైన జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 సం, అడుగు పెట్టిన సంధర్భంలో ప్రతి మాదిగ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలలో ఎమ్మార్పీఎస్ జెండా లను ఆవిష్కరించి గ్రామాలలో మాదిగ దండోరా పండుగలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు పరికి మహేష్. మాదిగ. ఎంఎస్పి జిల్లా నాయకులు వాసంపెల్లి సతీష్ మాదిగ. వాసంపెల్లి విజయ్ మాదిగ. కొంచర్ల ముత్తయ్య మాదిగ. వాసంపెల్లి రాంబాబు మాదిగ. వాసంపెల్లి సారయ్య మాదిగ. వాసంపెల్లి నర్సింహా రావు మాదిగ. చిట్యాల రూపేష్ మాదిగ. వాసంపెల్లి హరీష్ మాదిగ. పరికి ప్రవీణ్ మాదిగ. మండలంలోని పలు గ్రామాల ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శి లు. పలు గ్రామాల మాదిగ పెద్దలు. మహిళాలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషిచేయాలి

## -జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే

**భూపాలపల్లి/జూలై7(జర్నలిస్ట్ వార్త):** ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పోలీసు అధికారులు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీస్ అన్నారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ వివిధ రకాల సమస్యలతో వచ్చిన 18 మంది బాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల



సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా, పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలనీ పేర్కొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/జూలై7(జర్నలిస్ట్ వార్త):** ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 63 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం లోపు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల ప్రజావాణి కార్యక్రమ లక్ష్యం నెరవేరదని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తడితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి గిడ్డంగుల సంస్థ గోడౌన్ లో అకస్మిక తనిఖీ

## జూని యార్ అసిస్టెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన కార్పొరేషన్ చైర్మన్



**సత్తుపల్లి/జూలై7(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి లోని గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు సోమవారం అకస్మిక తనిఖీ తనిఖీ చేశారు. మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యం ను నిల్వ చేస్తుండగా కెమికల్ ఉపయోగించే విధానాన్ని చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యం నిల్వ వివరాలు ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ లో ఉన్న స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. కాగా విదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న జూనియర్‌అసిస్టెంట్ రాజేష్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాయపర్తి/జులై7(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఎమ్మార్పీఎస్ మండల కో- ఇన్చార్జ్ వశపాక కుమార్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవవేడుకలలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి జిల్లా ధర్మయ్య మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 7న 1994 ప్రకాశం జిల్లా ఈదుమూడి అనే గ్రామంలో 20 మందితో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడిన మాదిగ దండోరా ఉద్యమం అంచలంచెలుగా ఎదిగిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ రెండు తెలుగు రాష్ట్రాలలో అనేకమంది పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశంసలు పొంది దేశంలోనే అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు మందకృష్ణ మాదిగ అందుకున్నారని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత గబ్బెట బాబు మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఐత అనిల్, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గారే నరేష్, కో- కన్వీనర్ పీరని రాజు, ఐత కుమార్, మండల నాయకులు కుమార్, గారే కర్ణాకర్, ఐత భాస్కర్, కుమార్, బచ్చలి యాకయ్య, లింగాల దిలీప్, ఐత చందు, జేరిపోతుల ప్రవీణ్, జేరిపోతుల పరుశరాం, దర్గయ్య, ఐత కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శ



రాయపర్తి/జులై7(జర్నలిస్ట్ వార్త): మండలంలోని శివరామాపురం గ్రామంలో మారుపల్లి రామ్ రెడ్డి, తండ్రి మారుపల్లి గోపాల్ రెడ్డి, మైలారం గ్రామానికి చెందిన తాళ్ళ వెంకట్ రెడ్డి తల్లి తాళ్ళ సుగుణమ్మ, కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాల్లపల్లి శ్రీనివాస్ రావు ఇటీవల అనారోగ్యాలతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య, నాగపూరి సోమయ్య, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, పెద్దగోళ్ళ రాజ్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, కుంట రాంబాబు, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, గారే నరేష్, చెడుపాక కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు జగన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు.





**వేలేరు/జులై7(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని అమరవీరుల స్తూపం సమీపంలో వేలేరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు హనుమకొండ మనోజ్ కుమార్, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు కనుకం రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమవారం బొడ్డు శాంతిసాగర్ హాజరై ఎంఆర్ పిఎస్ జెండా ఆవిష్కరణ చేయడంతోపాటు ఎంఆర్ పి ఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా శాంతి సాగర్, వేలేరు గ్రామమాజీ ఉపసర్పంచ్ ఎండి సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉదయించిన సూర్యుడిలా 31 సంవత్సరాల అలుపెరుగనిపోరాట ఫలితమే నేడు వర్గీకరణను సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఈ వర్గీకరణకు మొదటగా అంకురార్పణ 1994 జూలై 7 ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 50 మందితో మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానం నేటికీ 31 సంవత్సరాలు పూర్తి చేసుకుంది ఈ 31 సంవత్సరాలలో ఎస్సీ వర్గీకరణతోపాటు ఆరోగ్యశ్రీ, ఫాస్టాగ్ కోర్టులు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ పెంచన్ విధానాన్ని అమలు పరుచడమే కాకుండా చిన్నపిల్లలకు గుండే ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ పథకం ఇలా సమాజంలో ఎన్నో రకాల సంక్షేమ పథకాలకు మూలపురుషుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడుతూ రాబోయే రోజులలో సామాజిక ఉద్యమాలను కూడా కొనసాగించే అవసరం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో రామంచ ఏసు, రామంచ సుధాకర్, ఉమ్మడి మండలాల మాజి అధ్యక్షుడు కోదూరి కరుణాకర్ మాజీఉప సర్పంచ్, ఎండి సద్దాంహుస్సేన్,
అక్కల శంకర్, జోగు మల్లయ్య, జోగు ప్రసాద్ , కొయ్యడ శ్రీనివాస్, కనకం సంబరాజు, పూర్ణ చందర్, మోతె రాజమౌళి, చంద్రయ్య, కనకయ్య, గంగయ్య, రవి, తాటికాయల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/జూలై7(జర్నలిస్ట్ వార్త):** మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం శుభాష్ నగర్ సమ్మక్క సారక్క జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకుమహిళా శక్తి సంబరాలు కార్యక్రమాలు వారం రోజులు పాటు జరపాలని నిర్ణయించారని తెలిపారు. మహిళా శక్తి సంబరాలు మహిళల నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణతో మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక మహిళలకు వ్యాపారాలు నిర్వహణ, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అందులో సెర్ఫ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు మహిళలు సాధించిన ప్రగతి మరియు మహిళా శక్తి కార్యక్రమంలో ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ ఔట్ లెట్, మహిళా శక్తి, బస్సులు, సౌర శక్తి ప్లాట్లు ద్వారా విద్యుత్ సరఫరా, పెట్రోల్ బంకులు, వ్యవసాయ పనిముట్లు, పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు మొదలగు కార్యక్రమాలను మహిళల ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారత అన్ని సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ముదురుకోళ్ల సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ






**భూపాలపల్లి/జూలై7(జర్నలిస్ట్ వార్త):** ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, టిఎస్ఎండిసి, ఇరిగేషన్, పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ఇసుక రీచ్ లను గుర్తించి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు ఇసుకను అందించేందుకు రవాణా జరిగే కిలోమీటర్ల దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను నిర్ణయించాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇసుక రీచ్ ల అనుమతుల కోసం నివేదికలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులతో కలిసి పరిశీలించి మన ఇసుక వాహనం అనే మొబైల్ యాప్ తీసుకురావడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, టి ఎస్ ఎం ఐ డి సి, ఇరిగేషన్ పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, భూగర్భ జల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల పక్షాన పోరాటం - పేదల హక్కుల కోసం జైలుకెళ్లడానికైనా సిద్ధం!

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడిన పాడి కౌశిక్ రెడ్డి



**హుజురాబాద్/జూలై7(జర్నలిస్ట్ వార్త):** ఆడబిడ్డల పక్షాన పోరాటం %-% పేదల హక్కుల కోసం జైలుకెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నానని పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కమలాపూర్ మండలానికి చెందిన దాదాపు 100 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ
భారతదేశంలోనే ఆడబిడ్డల భద్రత కోసం ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ రె అన్నారు. కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. మొదట్లో రూ.50,000 నుంచి ప్రారంభించి, రూ.1,00,116 వరకు పెంచిన నేత. ఆడబిడ్డలకు మేనమామలా నిలిచారు. ఈరోజు చెక్కులు ఇవ్వాల్సిన బాధ్యత, మండలానికి వెళ్లి అందించాలని ఉంది. కానీ ప్రభుత్వం చట్టవిరుద్ధంగా అడ్డుకోవడం వల్ల హైకోర్టుకే వెళ్లాల్సి వచ్చింది. హైకోర్టు మొట్టికాయలు వేసిన తర్వాతే ప్రభుత్వం చెక్కులు ఇవ్వడం ప్రారంభించిందన్నారు. ప్రజలకు మేలు జరిగే పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతుందని. నన్ను జైలుకు పంపినా, ప్రజల ప్రశ్నల్ని ఉంచుతూనే ఉంటాఅని. పేదల కోసం జైలుకెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. కేసీఆర్ కిట్ నిలిపివేయడం వల్ల ప్రభుత్వాసుపత్రుల్లో డెలివరీలు తగ్గాయని గుర్తు చేశారు. పేరును మార్చినా సరే, ఆ పథకాన్ని కొనసాగించాలన్నారు. పథకం రాజకీయం కాకూడదు. వైఎస్ఆర్ హయాంలో ప్రారంభమైన ఆరోగ్యశ్రీ పథకాన్ని కేసీఆర్ మార్చకుండా కొనసాగించారని గుర్తుంచుకోవాలని. ఇప్పుడు రైతులకు ఇచ్చే రూ.12,000 కాకుండా, హామీ ప్రకారం రూ.15,000 ఇవ్వాలి. ఒక్క రైతుకు సగటున రూ.లక్ష బాకీ పడింది. యూరియా అందుబాటులో ఉంచాలి. కాళేశ్వరం నీటిని త్వరగా విడుదల చేయాలి. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మన నీళ్లను ఆంధ్రాకు తరలిస్తే ఊరుకోము. మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.2500 ఇవ్వాలి. హుజురాబాద్ నియోజకవర్గంలోని లక్షా 26 వేల మహిళలకు న్యాయం చేసిన తర్వాతే ఓట్లు అడగాలి. లేకపోతే మహిళలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ ఒక పార్టీ కాదు ప్రజల మనస్సుల్లో నాటుకుపోయిన జాగీరు. ఈ భూమిలో పేదల కోసం పోరాడే నేస్తం. మన బీఆర్ఎస్. అని స్పష్టంగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రవీందర్ మండల సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు, మాజీ జెడ్పిటిసి నవీన్, ఇంద్రసేనా రెడ్డి కేడిసిసి డైరెక్టర్ కృష్ణప్రసాద్, రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడ్డంకులను అదిగమించి నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**-చుక్కా రమేష్ ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**-ఇందిరమ్మ ఇళ్ళ పంపిణీ పై సమగ్ర విచారణ జరిపించాలి**

**-పత్రికా స్వేచ్ఛను, నిరసన తెలిపే స్వేచ్ఛను హరించే హక్కు మీకెవరిచ్చారు.**

**-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**



**భూపాలపల్లి/జూలై7(జర్నలిస్ట్ వార్త):**చల్వాయి గ్రామ వాస్తవ్యులు చుక్కా రమేష్ ఆత్మహత్య చేసుకునేలా తనని మానసికంగా ఇబ్బంది పెట్టిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ములుగు నియోజకవర్గంలో ఇటీవల ఇందిరమ్మ ఇళ్ళలో జరిగిన అవకతవకలపై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించిన చల్వాయి గ్రామ వసతి యువకుడు చుక్కా రమేష్ ను కాంగ్రెస్ కార్యకర్తలు,పోలీస్ అధికారులు వేధింపులకు గురి చేయడంతో చుక్కా రమేష్ హత్మహత్య చేసుకుని మృతి చెందాగా, చుక్కా రమేష్ ఆత్మహత్యను ప్రభుత్వ హత్య గా భావించి అందుకు కారకులైన వారిని శిక్షించాలంటు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ పిలుపు నివ్వగా నేడు బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్ట్ చేస్తున్న పోలీస్ అధికారుల అడ్డంకులను ఆదిగమించి ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని చెప్పి ఇందిరమ్మ కమిటీ పేరుతో పేద ప్రజలను ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇళ్ళను కాంగ్రెస్ కార్యకర్తలకు ఇవ్వడం పై యువకుడు చుక్కా రమేష్ గారు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అతను ఆత్మహత్య చేసుకునేలా కాంగ్రెస్ కార్యకర్తలు,పోలీస్ అధికారులు వేధింపులకు గురి చేస్తే అతను ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది. అదే విదంగా ఇటీవల ఇందిరమ్మ ఇళ్ళ పంపిణిలో అవకతవకలపై శ్రీకాంత్ రెడ్డి అనే మీడియా మిత్రుడు ప్రశ్నిస్తే అతని పై దాడి చేయడం జరిగింది. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. చుక్కా రమేష్ మరణానికి వారి కుటుంబ సభ్యులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపునిస్తే మా




బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి మా యొక్క హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసు అధికారులు కూడా ఏక పక్షముగా వ్యవహరించ వద్దు అని కాంగ్రెస్ పార్టీ ర్యాలీ కార్యక్రమానికి పర్మిషన్ ఇచ్చి, బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమానికి ఎందుకు ఈ అడ్డంకులంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అఖండ విజయంతో గెలిపించుకోవాలి

## సత్తుపల్లి ఎంఎల్ఏ, డాక్టర్ మట్టా రాగమయి,డాక్టర్ మట్టా దయానంద్

## ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్.





సత్తుపల్లి/జూలై7(జర్నలిస్ట్ వార్త):కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అఖండ విజయంతో గెలిపించుకోవాలని

సత్తుపల్లి ఎంఎల్ఏ, డాక్టర్ మట్టా రాగమయి,డాక్టర్ మట్టా దయానంద్ ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం ..సత్తుపల్లి పట్టణం – రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హల్ లో సత్తుపల్లి మండలం సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక సంస్థల సన్నాక సమావేశ శంఖారావం కార్యక్రమాన్ని మొట్టమొదటగా సత్తుపల్లి పట్టణం లో నిర్వహించగా ముఖ్య అతిథులుగా సత్తుపల్లి నియోజకవర్గం ఎంఎల్ఏ రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సంస్థల సర్పంచ్,ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారి వారి గ్రామాల్లో బలమైన అభ్యర్థులను ఎటువంటి వర్గ విభేదాలు లేకుండా ఏకతాటిగా ఎన్నుకొని మీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అఖండ విజయంతో గెలిపించుకోవాలని పలు సూచనలు సలహాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర మంత్రివర్యులు భట్టి , మంత్రి తుమ్మల , మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో మన రాష్ట్ర0,మన ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటివరకు సుమారు 800 కోట్లు రూపాయలు తీసుకురావడం మన అదృష్టం అందుకు సహకరించిన ముఖ్యమంత్రి కి,మన జిల్లా మంత్రులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్, సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,గిడ్డంగుల చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, పీసీసీ జనరల్ సెక్రెటరీ నూతి సత్యనారాయణ, ఎక్స్ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సౌజన్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్, సీనియర్ నాయకులు వడ్డే నారాయణ, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ అంజని, సత్తుపల్లి మండల సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, మాజీమున్సిపల్ వైస్ చైర్మన్ సుజాల రాణి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు కుమారి, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి మండలం, సత్తుపల్లిపట్టణ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావం దినోత్సవం వేడుకలు

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం**

**వేల గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ రామంచ భరత్**





**హుజురాబాద్/జులై7(జర్నలిస్ట్ వార్త):**
జమ్మికుంట మండలం కోరపల్లి వెంకటేశ్వర్లపల్లి గ్రామాలలో సోమవారం రోజున కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో కోరపెల్లి వెంకటేశ్వర్ల పల్లి గ్రామాల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31 ఆవిర్భావం దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, వేల గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ రామంచ భరత్ హాజరయ్యారు అనంతరం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు కొబ్బరికాయలు కొట్టి జెండాలను ఆవిష్కరించారు అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య మాట్లాడుతూ మాదిగ జాతికి జరుగుతున్న విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ల అన్యాయాలపై మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 31 సంవత్సరాల క్రితం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి ప్రకాశం జిల్లా ఈదుమూడి నుండి ప్రారంభమైన ఉద్యమం ఈరోజు దేశవ్యాప్తంగా విస్తరించిందని కృష్ణ మాదిగ మాదిగ జాతికే కాకుండా అట్టడుగు వర్గాల ప్రజలే కాకుండా అగ్రవర్ణ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తను ముందుండి పోరాడి వారి హక్కులను సాధిస్తారని గత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చిన్న పిల్లలకు గుండె జబ్బులతో బాధపడుతున్న వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం తీసుకురావడం తోపాటు వితంతువులకు వికలాంగులకు పెన్షన్స్ పెంచే విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పెన్షన్లు సాధించడంలో కీలక పాత్ర పోషించారు గతంలో కేంద్రం లో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లను తగ్గిస్తానని ప్రకటన చేసిన వెంటనే భారతదేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలలో పర్యటించి అన్ని రాష్ట్రాలలో ఉన్న దళితులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రతిపక్ష పార్టీలను సహకారం తీసుకొని ఎన్డీఏ ప్రభుత్వాన్ని మెడల్ వంచి రిజర్వేషన్లను తొలగిస్తానన్నా ప్రకటనను వెనక్కు తీసుకునే విధంగా ప్రత్యేక పోరాటం చేశారు ఎస్సీ వర్గీకరణ విషయంలో అనేక అవమానాలు ఎదుర్కొన్న వెనకాడకుండా సుదీర్ఘంగా 30 సంవత్సరాలు పోరాటం చేసి సుప్రీంకోర్టు నుండి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలను ఒప్పించి షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ సాధించిన ఘనత మందకృష్ణ మాదిగ దక్కింది కేంద్ర ప్రభుత్వం పై సంవత్సరాలు ఆయన చేసిన పోరాటాన్ని గుర్తించి పద్మశ్రీ అవార్డును ప్రధానం చేయడం యావత్తు భారతదేశ ప్రజలకే గర్వకారణం అన్నారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కోరపల్లి గిరవేన ఓదెలు వెంకటేశ్వర్ల పల్లి ఉపసర్పంచ్ పోల్సాని శ్రీనివాసరావు వార్డ్ మెంబర్ బండారి రాజకుమార్ బుడగ జంగం జిల్లా నాయకులు రేపెల్లి వెంకటేష్, నేతకాని సంఘం నాయకులు కొండు బిక్షపతి, హమాలి సంఘం నాయకులు బండారి శ్రీధర్ , బిజెపి నాయకులు రెంటాల మహేందర్, నాయి బ్రాహ్మణ సంఘం కొత్తగట్టు సంపత్ , మైనాటి నాయకుడు ఎండి రహీం, యాదవ సంఘం అధ్యక్షులు గిరవైన సతీష్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని అంకుస్ మాట్ల సంజీవ్ కుమార్, నాగిళ్ల ఓంకార్, గాజుల అర్జున్ పుల్లూరి రాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇల్లు ఎఫెక్ట్... పెరిగిన ధరలు...

**సత్తుపల్లి/జూలై 7(జర్నలిస్ట్ వార్త):** పేద, మధ్య తరగతి ప్రజల కల అయిన ఇందిరమ్మ ఇళ్లు పై ధరల భారం . ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు ఇప్పుడిప్పుడే మొదలు పెడుతున్న తరుణంలో ఇంటి నిర్మాణ సామగ్రి రేట్లు అధికం కావడం తో పేద మధ్య తరగతి ప్రజల కు భారం గా మారింది. వీటికి తోడు సిమెంట్,స్టీల్,ఇసుక ధరల తో పాటు, కూలి రేట్లు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. ప్రస్తుతం పెరిగిన ధరలు ను బట్టి ఒక్కో ఇంటి పై ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షల తో పాటు,మరో రూ. 2నుంచి 4లక్షల వరకు అదనపు భారం పడుతుందని లబ్ధి దారులు వాపోతున్నారు.

## అమ్మ పేరు తో ఓ మొక్క కార్యక్రమం లో

# వేంసూర్ మండల బీజేపీ





**వేంసూర్/జూలై 7(జర్నలిస్టు వార్త):** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆదేశానుసారం అమ్మ పేరుతో మొక్క అనే కార్యక్రమము శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ పిలుపు మేరకు వెంసూర్ మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన, ,యువ మోర్చ అధ్యక్షులు దుపటి వంశీ ఆద్వర్యంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమం దిద్దుపూడి గ్రామంలో 284,285 బూత్ ల్లో, వేం సూరు 273,274,275,276 బూత్ ల్లో, అడ సర్లపాడు 252,253, బూత్ ల్లో, కల్లూరుగూడెంలో 266,267 బూత్ ళ్లో మొక్కలు నాటడం జరిగింది. జిల్లా కౌన్సిల్ సభ్యులు పర్స రాంబాబు, మాజీ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు మట్ట ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శులు , ఉబ్బాల కృష్ణ, ఎస్సీ మోర్చ అధ్యక్షులు కిన్నెర మహేష్, , కిసాన్ మోర్చా అధ్యక్షులు మాదిరాజు శ్రీనివాసరావు, రఘునాథరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, మౌళి స నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా ఓర్సు రమేష్



తల్లాడ/జులై7(జర్నలిస్ట్ వార్త):సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా ఓర్సు రమేష్ సోమవారం ఎన్నికైనట్లు తెలిపారు తల్లాడ మండలం మహాసభలో పోటు ప్రసాద్ ప్రాంగణంలో జరిగిన ఈ సభలో తల్లాడ మండలం చెందిన ఓర్సు రమేష్ ను మరొకసారి మండల కార్యదర్శిగా మరో 15 మంది మండల కౌన్సిలర్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం ఓర్సు రమేష్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నామీద ఉంచినటువంటి విశ్వాసాన్ని కాపాడతానని నిరంతరం ప్రజల పక్షంగా పోరాటం చేస్తామని ఆయన అన్నారు

## బీజేపీ నాయకున్ని పరామర్శించిన

# మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే



పర్వతగిరి/జూలై7( జర్నలిస్ట్ వార్త): మండలం లోని అన్నారం గ్రామంలో బీజేపీ జిల్లా ఉప అధ్యక్షుడు కుసుమ యాకాంబ్రం తల్లి కుసుమ రాధమ్మ( 70) మరణించగా సోమవారం వరంగల్ మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరావు , వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీ రాములు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కుడికాల శ్రీధర్, బత్తిని జలేందర్, గుండా సాయిలు, ఈరగాని సాంబయ్య, సంతోష్ పాల్గొన్నారు.

# ఇరువర్గాల ఘర్షణ.. తీవ్ర ఉద్రిక్తత



పర్వతగిరి/జూలై7(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి లోని రిజర్వాయర్ వైపు పంట పొలాలకు వెళ్లడానికి గాను ఎస్సారెస్పీ కాల్వకు ఇరువైపులా రోడ్డు ఏర్పాటు చేయడానికి జెసిబి రావడంతో ఘర్షణ జరిగి రైతులు పరస్పరం దాడులు చేసుకున్నారు. కాలువ పక్కన రోడ్డు వేయాలని కొందరు... రోడ్డు వేస్తే తమ భూములను కోల్పోతామని మరికొందరు వాగ్వాదానికి దిగారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులకు సమాచారం అందించడంతో ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# యూరియా కోసం రైతుల పడిగాపులు



**పర్వతగిరి/జూలై7( జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం ఏనుగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద సోమవారం యూరియా కోసం రైతులు పడిగాపులు కాశారు. సుమారు 4 గంటలపాటు లైన్లో నిలబడితే రేపు ఇస్తామని అంటున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఏ వో ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ డిస్పాచ్ ఐడీ జెనరేట్ కాకపోవడంతో యూరియా పంపిణీ చేయలేదని, గోదాం లో 22 మెట్రిక్ టన్నుల యూరియా ఉందన్నారు. మంగళవారం నుంచి పంపిణీ చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు.

## జూబ్లీహిల్ గెలుపు కోసం కృషి చేస్తాం: బిజెపిచీఫ్



హైదరాబాద్,**జులై7(జర్నలిస్ట్ వార్త):**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తమకు సవాల్ లాంటిదని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. అయితే ఇక్కడ గెలుపు లక్ష్యంఅ తమ వ్యూహాలు ఉంటాయని అన్నారు. బలమైన ప్రతిపక్షం ఉంటే ఉపఎన్నికల్లో అధికార పార్టీ గెలవదన్నారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలపై భాజపా ఫోకస్ చేయలేదని చెప్పారు. ఈసారి దృష్టి సారిస్తామని.. 25 రోజుల్లో పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ కూర్పుపై ముఖ్య నేతలతో చర్చిస్తామని చెప్పారు. అందులో అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. భాజపాలో వర్గాలేమీ లేవని.. అందరం పార్టీ లైన్‌లో కలిసికట్టుగా వెళ్తామని వివరించారు. జూబ్లీహిల్స్‌లో బలమైన అభ్యర్థిని రంగంఓలకి దింపుతామని అన్నారు. ఎట్టి పరిస్తితుల్లోనూ గెలుపు లక్ష్యంగాపనిచేస్తామని అన్నారు.

-----------------

# హిమాచల్‌లో తగ్గని వరద ఉధృతి

## వరదనీటిలో మునిగిన సహకార బ్యాంక్

సిమ్లా,**జులై7(జర్నలిస్ట్ వార్త):**హిమాచల్ ప్రదేశ్‌ను వరదలు ముంచెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సహకార బ్యాంకు నీట మునిగింది. దీంతో లక్షల్లో నగదు, లాకర్లలో దాచిన నగలు, విలువైన పత్రాలు పాడైనట్లు భావిస్తున్నారు. దీంతో కోట్లలో నష్టం జరిగినట్లు- అంచనా వేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్‌లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు చాలా ప్రసిద్ధి. సమీపంలోని పట్టణాలకు చెందిన వందలాది మంది వ్యాపారులు, వేలాది మంది ఖాతాదారులు తమ డబ్బును ఈ బ్యాంకులో డిపాజిట్ చేస్తుంటారు. నగదుతోపాటు- నగలు, విలువైన పత్రాలను బ్యాంకు లాకర్లలో దాచుకున్నారు. కాగా, జూన్ 20 నుంచి జూలై 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాన్ని 23 ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వర్షాలు, వరదలకు మండి జిల్లా అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో తునాగ్ మార్కెట్ ప్రాంతంలోని రెండతస్తుల బిల్డింగ్‌లో ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకు వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. నీటి ప్రవాహం ఉధృతికి ఒక షట్టర్ పైకి లేచింది. మరో రెండు షట్టర్‌లు వంకరపోయాయి. మరోవైపు వరద నీటి వల్ల ఆ బ్యాంకులోని లక్షలాది నగదుతోపాటు- లాకర్లలో ఉన్న నగలు, డబ్బు, ఇతర పత్రాలు పాడై ఉంటాయని బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. కోట్లలో నష్టాన్ని అంచనా వేస్తున్నారు. దీంతో వ్యాపారులు, కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు. వరదల వల్ల ఆ బ్యాంకు నుంచి కొట్టు-కుపోయిన విలువైన వస్తువులు చోరీ కాకుండా ఉండేందుకు స్థానికులు అక్కడ కాపలా ఉన్నారు.

# అమెరికాలో హైదరాబాదీల సజీవదహనం



**హైదరాబాద్ జులై7(జర్నలిస్ట్ వార్త):** సెలవులను సరదాగా ఎంజాయ్ చేద్దాం అనుకున్న ఆ కుటుంబాన్ని మృత్యువు ముద్దాడింది. సెలవులకు వెళ్లి సజీవదహనం అయిన షాకింగ్ ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హైదరాబాద్ కు చెందిన ఓ కుటుంబం ఈ ప్రమాదంలో సజీవ దహనమైంది. ఈ ఘటన పెను విషాదం నింపింది. ఘటనకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. అమెరికాలో హైదరాబాద్ కు చెందిన ఓ కుటుంబం సజీవ దహనం అయింది. సెలవుల కోసం డలాస్‌కు వెళ్లిన ఆ కుటుంబం కానరాని లోకాలకు వెళ్లిపోయింది. ఈ ఘోర రోడ్డు రోడ్డు ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే సెలవుల్లో గడిపేందుకు హైదరాబాద్ నుంచి శ్రీవెంకట్, తేజస్వినీ దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి డలాస్ వెళ్లింది. అట్లాంటలోని బంధువుల ఇంటికి కారులో శ్రీవెంకట్ కుటుంబంతో కలిసి వెళ్లాడు. అట్లాంటా నుంచి డాలస్‌కు తిరిగి వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం సంభవించింది. గ్రీన్‌కౌంటీ వద్ద రాంగ్‌రూట్‌లో వచ్చి కారును మినీ ట్రక్కు ఢీకొట్టింది. ట్రక్కు ఢీకొట్టడంతో కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. శ్రీవెంకట్, తేజస్వినీ దంపతులతో పాటు ఇద్దరు పిల్లలు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. అప్పటికే కారు మొత్తం బూడిద కావడంతో ఎముకలను ఫోరెన్సిక్‌కు పంపారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన శ్రీవెంకట్, తేజస్వినీ దంపతులు, వారి ఇద్దరు పిల్లలుగా పోలీసులు గుర్తించారు. వారి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. డిఎన్ఏ శాంపిల్స్ తీసుకుని మృతదేహాలను బంధువులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దుర్ఘటన గురించి తెలిసి శ్రీవెంకట్ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కాగా, హైదరాబాద్‌ని సుచిత్రలో శ్రీవెంకట్ కుటుంబం నివాసముంటోంది.

# కూలిల చేతితో మమకారం అన్నం ముద్ద

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్





**కల్లూరు/జులై7(జర్నలిస్ట్ వార్త):** వ్యవసాయ మహిళా రైతు కూలీలను సోమవారంరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కలుసుకొని వారితో కాసేపు ముచ్చతించారు. మధ్యాహ్నం భోజనం సమయం కావడం తో వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీల ను చూసి ఆగి వారితో ముచ్చటించారు. ఈ క్రమం లో రైతు మహిళా కూలీల భోజనం అభిమాన నాయకునికి పెట్టారు వారి చూపిన మామ కారానికి వారితో కలిసి భోజనం చేసారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు, ప్రత్యేకంగా మహిళలకు అందుతున్న పథకాలు గురించి ప్రతి ఒక్క మహిళను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్లు వరకు ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ బండ ఇలా అన్ని పథకాల గురించి మహిళలని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గురించి మహిళల చాలా ఆనందంగా ఉన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిజమైన పేదవాడికి పథకాలు అందుతున్నాయని, గత బి ఆర్ ఎస్ పార్టీ పాలన లో పేదవాడికి ఒక్క పథకం కూడా అందలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పది సంవత్సరాల తర్వాత పేద వాడి ఇంటి కల నెరవేర్చారు అని,ప్రతి గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని అని మహిళా కూలీలు తెలియజేసారు. కడుపునిండా ప్రేమతో భోజనం పెట్టిన అక్కాచెల్లెళ్లకు ధన్యవాదాలు తెలియజేసిన డాక్టర్ మట్టా దయానంద్. మున్సిపాలిటీ పరిధిలో మొదటి వార్డ్ (కప్పల బంధం)నందు ప్రభుత్వ పాఠశాల లో దాత జిల్లెల్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల కు స్కూల్ బ్యాగ్స్, భోజన ప్లేట్స్ పంపిణీ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని పంపిణి చేసారు. కప్పలబంధం మున్సిపల్ వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు జరుగుతున్న తిరును లబ్ధిదారులను కలుసుకొని వారితో మాట్లాడి పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆళ్లకుంట నరసింహారావు, బాగం ప్రభాకర్ చౌదరి, మట్టా రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లీ తండ్రులు, కల్లూరు పట్టణం, మండలం, కప్పలబంధం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా మొహర్రం వేడుకలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి/జులై7(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సోమవారం మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించి పిర్లను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ముస్లిం సోదరులు డప్పు చప్పులతో,డిజె పాటలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకైన మొహర్రం వేడుకలను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య,గ్రామ పార్టీ ఇంచార్జి గజావెల్లి ప్రసాద్,ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్,పెద్దగోళ్ళ రాజ్, పోగులకొండ వేణు, కుంట రాంబాబు, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, గారే నరేష్,మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్,గుమ్మడిరాజ్ శ్రీనివాస్, కత్తి సోమన్న, చెన్నబోయిన యాకయ్య, ఎండీ నజర్, ఎండీ ఖలీల్, ముద్రబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఫలాలు అన్ని కులాలకు అందించడమే మందకృష్ణ లక్ష్యం

## వివిధ రాజకీయ పార్టీల నాయకులు జర్నలిస్టులకుఘనంగా సత్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు







ధర్మసాగర్/జూలై7( జర్నలిస్టు వార్త): వర్గీకరణ ఫలాలు అన్ని కులాలకు సమానంగా అందించాలని లక్ష్యంతో మందకృష్ణ మాదిగ 31 సంవత్సరాలు ప్రజల సహకారం ఉద్యమాలు చేసి వర్గీకరణ సాధించారని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు వందల శ్రీనివాస్ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సోమవారం రాజకీయ పార్టీల నాయకులు జర్నలిస్టులకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి పాల్గోని మాట్లాడుతులి మాదిగలలో %ాజ% వర్గీకరణ లేకపోవడం వలన తరతరాలుగ తరతరాలుగ నష్టపోతున్నారని 1994 జులై 7 న %వీ౹ాా% ఉద్యమాన్ని స్థాపించినారు, 2000 సంవత్సరంలో వర్గీకరణ ను సాదించుకోవడం జరిగినది, 2000 నుండి 2004 నాలుగు సంవత్సరం వరకు 6000 వేల ఉద్యోగాలు రావడం జరిగినది. అన్ని ఉద్యోగాలు మాదిగలకు రావడన్ని జీర్ణించు కోలేని మాలలు సుప్రీం కోర్టులో స్టే వేయించి నిలిపి వేయడం జరిగినది, మళ్ళీ కృష్ణ మాదిగ గారు ఉద్యమాన్ని ముందుకు నడపటం జరిగినది లి2025 సంవత్సరంలో %ాజ% వర్గీకరణ ను సాదించుకోవడం జరిగినది, ఉద్యమం ప్రారంభం నుండి వర్గీకరణ అమలు అయినప్పటి వరకు ఎమ్మార్పీఎస్ ఉంద్యమంకు సహాయ సహకారాలు అందించిన అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను మరియు పత్రిక విలేకరులను శాలువాలతో సన్మానించి వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు మండల అధ్యక్షులు, సోంపెల్లి అన్వేష్, మండల నాయకులు కొట్టె శంకర్, గొల్లపల్లి అనిల్ మండల ప్రధాన కార్యదర్శి,మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు, వివిధ పార్టీల నాయకులు,,బొడ్డు శోభసోమయ్య,బొడ్డు కుమార్,బొడ్డు లెనిన్,గుర్రపు ప్రసాద్,మంద ఆరోగ్యం,నిమ్మ సుదర్శన్ రెడ్డి, రాజు, మాచర్ల రవి,మీడియా మిత్రులు,బొడ్డు కారియప్ప, కొట్టె లెనిన్,పోలుమారి గోపాల్,గజ్జెల సుమన్,ఇమ్మడి కమలాకర్,ఈసంపల్లి రమేష్,కొట్టె శ్రీధర్,కర్ర రాజేశ్వర్ రెడ్డి, పోలుమారి ప్రఫుల్,మక్కర మహేందర్,మోరపల్లి సంజీవ రెడ్డి, నక్క సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలి**

**ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వారం రోజులలో పూర్తి చేయాలి**

**మధిర పట్టణంలో జిం2 విధానంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళిక**

**ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మంబ్యూరో/జూలై7(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన పటిష్ట ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారంకలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, పైలెట్ ప్రాజెక్టు క్రింద వాటిని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. తెలంగాణ విద్య కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ గా అభివృద్ధి చేయాలని, ఎటువంటి పొరపాట్లు రాకుండా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన నిధులను ప్రత్యేకంగా ఎస్.డి.ఎఫ్, సిఎస్ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 12 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు తయారు చేసి తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆమోదం తీసుకుని అవసరమైన పరిపాలన ఉత్తర్వులు జిల్లా స్థాయిలో జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా ఈ అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మధిర పట్టణంలో జిం2 మోడల్ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. 13 ఎకరాల స్థలం గుర్తించామని, అక్కడ 427 ఇండ్లు నిర్మించడానికి ప్రణాళికలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గుడిసెల్లో ఉంటున్న పేదలను ఎంపిక చేసి ఇండ్లు మంజూరుకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం, సత్తుపల్లి, వైరా, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కూడా పెండింగ్ ఇండ్ల మంజూరు కోసం లబ్దిదారుల ఎంపిక బఫర్ జాబితాతో కలిపి సిద్ధం చేయాలని అన్నారు. ఇందిరా మహిళా డైరీ క్రింద అవసరమైన షెడ్స్ ఉపాధి హామీ క్రింద నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి

## మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి



**అనంతపురం,జులై7(జర్నలిస్ట్ వార్త):** ఏపీలో ఎక్కడా లేని విధంగా ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తి చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. సోమవారం ఉరవకొండలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్యని శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ఉరవకొండ పట్టణానికి తాగునీరు అందించేందుకు జనవరి ఒకటోవ తేదీన తాగునీటి పైప్‌లైన్ పనులు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తుచేశారు. పనులు పూర్తి చేసి ప్రాజెక్ట్‌ని నేడు ప్రారంభించామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రూ.22కోట్లతో కేవలం ఆరునెలల్లోనే తాగునీటి ప్రాజెక్ట్ పూర్తిచేశామని తెలిపారు. ఆరోజే తాను చెప్పానని.. తనను గెలిపించిన ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని అన్నారు. ఈ రోజు ఏన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించానని చెప్పుకొచ్చారు. వైసీపీ నేత వై. విశ్వేశ్వర్ రెడ్డి ఒక అసమర్థుడని చెప్పడానికి ఇదే నిదర్శనమని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు.

------------

# అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదం

## ఉత్తర్వులు జారీచేసిన ఏపి ప్రభుత్వం



**అమరావతి,జులై7(జర్నలిస్ట్ వార్త):** అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ఆమోదిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 30వ తేదీన విజయవాడలో జరిగిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాప్ నిర్వహించినట్టు- ఉత్తర్వుల్లో పేర్కొంది ఏపీ ప్రభుత్వం. ఈ వర్క్‌షాప్ ద్వారా ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి కొత్త -టె-క్నాలజీని సమన్వయంతో పనిచేసే దిశగా చర్చలు తీసుకోవాలని తెలిపింది ప్రభుత్వం. అమరావతిని గ్లోబల్ క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ను జూన్ 30 ప్రకటించింది ప్రభుత్వం. ఈ డిక్లరేషన్‌పై సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ద్వారా క్వాంటం పరిశోధన, ఆవిష్కరణ, ప్రతిభ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనునట్టు- తెలిపింది ప్రభుత్వం.. దేశంలోపే అతి పెద్ద క్వాంటమ్ వ్యాలీ బెడ్‌గా క్వా చిప్ ఇన్ ను వచ్చే 12 నెలల్లో అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్టు- ఉత్తర్వుల్లో తెలిపింది. 2035 నాటికి ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా అమరావతి అభివృద్ధి లక్ష్యంగా పేర్కొంటూ ఉత్తర్వులు ఇచ్చింది. 2026లో ప్రారంభం అయ్యే అమరావతి క్వాంటమ్ అకాడమీ ద్వారా శిక్షణ , ఫెలోషిప్ లు అందజేయాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం..

# చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలి

## వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల ఆందోళనకు షర్మిల మద్దతు




**అమరావతి,జులై7(జర్నలిస్ట్ వార్త):**
వైఎస్సార్ కడప జిల్లాలోని ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, దీనికి గత వైసీపీ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని... దీనికి సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వర్సిటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఆమె సోమవారం మద్దతు తెలిపి, వారి సమస్యలపై తీవ్రంగా స్పందించారు.కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీవోఏ) నుంచి తప్పనిసరి అనుమతులు లేకుండా 2020లో విద్యార్థులను ఎలా చేర్చుకున్నారని ఆమె యూనివర్సిటీ యాజమాన్యాన్ని నిలదీశారు. "ఒక్కో విద్యార్థి సుమారు రూ.15 లక్షలు ఖర్చుపెట్టి ఐదేళ్ల కోర్సు పూర్తి చేయబోతున్నారు. ఈ సమయంలో వారి సర్టిఫికెట్లకు విలువ ఉంటుందో లేదో తెలియని పరిస్థితి నెలకొనడం అత్యంత బాధాకరం" అని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యకు మాజీ ముఖ్యమంత్రి జగన్, స్థానిక ఎంపీ అవినాశ్ రెడ్డి నిర్లక్ష్యమే కారణమని ఆమె ఆరోపించారు. "అధికారంలో ఉన్నప్పుడు సీఓఏ అనుమతుల కోసం వారెందుకు ప్రయత్నించలేదు? ఢిల్లీలోనే ఉండే సీఓఏతో ఎంపీ అవినాశ్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదు?" అని ఆమె ప్రశ్నించారు.అదే సమయంలో, గత ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ఉందని షర్మిల స్పష్టం చేశారు. "కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. అయినా ఈ చిన్న విషయాన్ని ఎందుకు పట్టించుకోవడం లేదు? విద్యార్థుల సర్టిఫికెట్లకు విలువ లేకపోతే వారి భవిష్యత్తు ఏమిటి? అని నిలదీశారు. విద్యార్థుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆమె తెలిపారు.ం

# అధికారం ఎక్కడుంటే అక్కడ మధుకర్ రెడ్డి పాగ..!

**నీ నైజం మండలంలో తెలవధి ఎవరికి ...?కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తే హీరో.. అవుతావా..!**
**నీచ రాజకీయాలకు పాల్పడితే ప్రజలే మీకు బుద్ధి చెబుతారు. బిఆర్ఎస్ ముఖ్య నాయకులు**



**బయ్యారం/జులై7(జర్నలిస్ట్ వార్త):** అధికారం ఎక్కడుంటే అక్కడ ఉండే మధుకర్ రెడ్డి నీ నైజం బయ్యారం మండల ప్రజలకు తెలియదా.. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నన్ని రోజులు కేసిఆర్ కు పాలాభిషేకం చేస్తివి , కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ పార్టీ దెయ్యం అయిందా...? అంటూ బిఆర్ఎస్ జిల్లా ,మండల నాయకులు ఏనుగుల ఐలయ్య మండల అధ్యక్షుడు తాత గణేష్ సొసైటీ ఉపాధ్యక్షుడు గంగుల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఘాటు విమర్శలు చేశారు. సోమవారం కోదండరామ ఫంక్షన్ హాల్ లో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 2014 నుండి 2018 వరకు కాంగ్రెస్ పార్టీలో బీఫామ్ పై గెలిచి కెసిఆర్ దేవుడంటూ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలో చేరి సీతారామ ప్రాజెక్టు 2016 17 సంవత్సరంలో కుడి ఎడమ కాలువల నుండి తాగునీరు సాగునీటి కోసం ప్రాజెక్టు నిర్మాణం కోసం పార్టీ పాటు పడిందని ఆనాడు తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా పొంగులేటి అప్పుడే కదా గెలిచింది పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైసీపీ నుండి గెలిచి అధికార పార్టీలో చేరారని ఆనాడు ఇల్లందు నియోజకవర్గంలో నుండి కోరం కనకయ్య ఎమ్మెల్యేగా గెలిచి కుడి కాలువ రోల్లపాడు నుండి బయ్యారం చెరువుకు నీటిని తరలిస్తామని డిపిఆర్ఓ తయారుచేసి దానిని కొంతమంది తమ స్వార్ధ ప్రయోజనాల కోసం రైట్ కెనాల్ ను మరిచి ప్రాజెక్టు నీటిని పాలేరుకు తరలిస్తున్న నోరు మెదపని, ఆనాటి ఎమ్మెల్యే నేటి ఎమ్మెల్యే కోరం కనకయ్య కాదా.. అని నేడు ప్రభుత్వంలో ఉండి దానిని ఎందుకు అడ్డుకోవడం లేదని, అధికారం ఎక్కడుంటే అక్కడ వాళ్ళు ఉండటమే ధ్యేయంగా పని చేస్తున్నారని,ఎద్దేవా చేశారు. ఎవరిని మోసం చేస్తానికి కేసీఆర్ బొమ్మలతో రాస్తారోకోలు నిర్వహించి దహనాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని పదవులు అలంకరించుకొని నేడు కేసీఆర్ అధికారం పోయేసరికి దెయమయ్యారని, నైతిక విలువలు ఉంటే .. దమ్ముంటే బిఆర్ ఎస్ బిక్ష తో పదవిలో ఊరేగుతున్న సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని తీవ్ర విమర్శలతో ఖండించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ దయాదాక్షిన్యాలతో సొసైటీ చైర్మన్ అయిన మూల మధుకర్ రెడ్డి మండల ప్రజలలో రైతులలో అపోహలు సృష్టిస్తూ.. హీరో కావాలని చూస్తున్నావని సీతారామ ప్రాజెక్టు నీటిని తరలించకపోతున్న కొత్త డ్రామాకు కాంగ్రెస్ నాయకులు తెరలేపారని, దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి గోదావరి నీటిని వస్తాయని, కల్లబొల్లి కబుర్లు చెబుతూ, మరోసారి మోసం చేసేందుకు,స్తానిక ఎమ్మెల్యే, ఇక్కడి కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారని ఆరోపించారు. మరో ఐదు సంవత్సరాలు ఇదే కాలయాపనతో రైతుల నోళ్లల్లో మట్టి పోయాలని, చూస్తున్నారని,దీనిని రైతులు గమనించాలని అన్నారు. భాను హరిప్రియ నాయక్ 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి నియోజకవర్గ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీలోకి నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలో చేరారని,గుర్తు చేశారు .202-23 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాలతో మాజి మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో కుడి కాలువ ద్వారా బయ్యారం చెరువు కు నీటిని అందించేందుకు మాజి ఎమ్మెల్యే హరిప్రియ 3200 కోట్లతో డి పి ఆర్ తయారుచేసి 2023 లో ఆర్థిక శాఖకు ఇచ్చారని, వారి వద్ద పెండింగ్ ఉంటే, అధికార కాంగ్రెస్ దానిని ఫైలు కదిలించలేని నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ఇదే కాకుండా మున్నేరు ప్రాజెక్ట్ కు 162 కోట్ల రూపాయలతో జీవోను పెట్టి పొంగులేటి, తుమ్మల ,బట్టి ,ముగ్గురు మంత్రులు పాలేరుకు నీటిని తరలించేందుకు కుట్రలు పన్నుతూ ఇక్కడి ప్రాంతాన్ని ముంపు ప్రాంతంగా తయారు చేసేందుకు ,నీటిని కొల్లగొట్టేందుకు మరో పతక రచన చేస్తున్నారని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పాశవీక, గ్లోబల్ చర్యలు అని, దీనిని నియోజకవర్గ ,మండల రైతులందరూ ముక్తకంఠంతో ఖండించాలని, ఈ ప్రాజెక్టు నిర్మాణం అయితే బయ్యారం రైతులకు తీరని నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం బయ్యారం చెరువుకు గోదావరి నీటిని తరలించి సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల దశల వారి ఆందోళన,ఉద్యమాల కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు విని మరోసారి మోసపోవద్దని హితవు పలికారు. రాబోయే రోజుల్లో ,కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతంలో నాయకుల తప్పుడు విధానాల తో భూస్థాపితం అవుతుందని స్థానిక స్థానం సంస్థల ఎన్నికల నేపథ్యంలో తమ ఉనికిని చాటేందుకు బిఆర్ఎస్ పార్టీపై అవాకులు ,చవాకులు పేలుతూ మీడియా ముందుకు వస్తూ షో చేస్తున్నారని, దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మురళి కృష్ణ,సింగారం శ్రీను, జరుపుల శీను, లక్ష్మణ్ నాయక్, వీరభద్రం, శోభన్, సంపత్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.

**పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ జన్మదినం సంబరాలు**



నల్లబెల్లి లో



వర్ధన్నపేట లో



ఎన్ని గల్లు గ్రామంలో



పర్వతగిరి గ్రామంలో

**వర్ధన్నపేట/జులై7(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన పురస్కరించుకొని సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో, అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకొన్నారు. వర్ధన్నపేట మండలం లో ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ జెండా ఎగురవేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పర్వతగిరి మండల ఇంచార్జ్ గోలి సుధాకర్ మాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి సీనపల్లి రాజు మాదిగ ఎమ్మెస్పీ మండల అధికారి బిరు బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చాడ కరుణాకర్ మాదిగ ఎర్ర సోమయ్య మాదిగ ప్రభాకర్ మాదిగ ప్రశాంత్ మాదిగ రాజు మాదిగ బిర్రు కొమురయ్య మాదిగ జస్టిన్ మాదిగ పేతురు మాదిగ శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి గ్రామంల్లో....

గ్రామం నల్లబెల్లి వర్ధన్నపేట మండలం వరంగల్ జిల్లా పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ జన్మదినం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ల్లో జిల్లా నాయకులు గోలి సుధాకర్, గ్రామ నాయకులు బిర్రు ప్రభాకర్,భాస్కర్,బిక్షపతి, బి ఆర్ ఎస్ నాయకులు టీ సురేష్,హరీష్, నారాయణ,మంద నాని,గోలి రాజు,గోలి విరస్వామి మాదిగ,ఎల్లయ్య, రవి,బిర్రు రమేష్,బి జె పి నాయకులు డోలి సతీష్, రమేష్, బిర్రు మధు మాదిగ తదితరులు ఉన్నారు.

పర్వతగిరి మండల కేంద్రంలో

ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ జన్మదినం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పర్వతగిరి మండల ఇంచార్జ్ గోలి సుధాకర్ మాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి మాట్లాడుతూ 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి అనే గ్రామంలో 20 మందితో పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడిన దండోరా ఉద్యమం అంచలంచలుగా ఎదిగి ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో అనేకమంది పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో

పర్వతగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు బొమ్మెర రాజు మాదిగ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాబు మాదిగ చిన్నపాక శ్రీనివాస్ మాదిగ జీడి గట్టయ్య మాదిగ కాంగ్రెస్ నాయకులు దబ్బేట నరసయ్య మాదిగ తాళ్ల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు దబ్బుట చిరంజీవి మాదిగ యాకయ్య మాదిగ ప్రసాద్ మాదిగ భాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగల్ గ్రామం ల్లో...

పర్వతగిరి మండలంలోని ఏనుగల్ గ్రామం ల్లో 31వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం,కృష్ణ మాదిగ జన్మదిన ఘనంగా జరిగాయి.

ఏనుగల్లు గ్రామంలో కుల పెద్ద మనుషులు మాసం యాకూబ్ బిక్షపతి సమన్వయం చేయగా కుల సంఘాల అధ్యక్షులు బీసీ నాయకులు తో 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం ఘనంగా జరుపుకోన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులైన కనుగంటి వీరేశం నల్లపు దేవేందర్ కానుగంటి కుమార్ బిజెప పార్టీ యువ నాయకులు నరేందర్ తొర్రి లక్ష్మణ్ వక్కల రాజు అజయ్ అరిగిన రామకృష్ణా మాసాని రమేష్ బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకన్న మాసాని కుమారస్వామి మహాస్వామి రవీందర్ మాసాని భాస్కర్ బూత్ కమిటీ సభ్యులు మాసాని భాస్కర్ మాసాని సాగర్ జను సత్యానందం వైష్ణాక హరిప్రసాద్ డాక్టర్ సుధాకర్ మాసాని సమ్మయ్య గజ్జల స్వామి మాఫ్ఫని అనూష మాసానిపద్మ మాసాని సదమ్మ మాసాని లక్ష్మి మాసాని ఏలియా నరహరి సింధు హక్కుల నాయకుడు తదితరులు పాల్గొన్నారు



కృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా ఫ్రూట్స్ పంపిణి చేస్తున్న నాయకులు సుధాకర్, రవి